ఆంధ్రభూమి వివిధవాఙ్మయపత్రిక
ఆదివారం 21-2-1971

ఎవరికథ?

—సుధశ్రీ-ఎస్. రాంబాబు

"డియర్ శ్రీ,

నీ ఉత్తరం అందింది. రిప్లయి ఆలస్యమయినందుకు క్షమించుకోగలవు. నీ నిరీక్షణలో వున్న ఆనందం ఉప్పొంగకూడదని చూడాలన్నదే! ఏవిటా రహస్యం? ఈ ప్రపంచం ఎంత అర్థంచేసుకుందామన్నా అర్థంలేదు. మన జీవితంలో ఆదుగడుగునా తారసపడే ఎవిధ రకాల వ్యక్తులను చూస్తూ వుంటే ఆశ్చర్యకర్తపై కోపం వగ కల్గుతుంటుంది. ఒక్కొక్కరి ఆదయామయమని లీలలకు నవ్వు ఎసుటుంది. ఎగ్జిమకంటూవాళ్ళ నీ కన్నీ వి వరంగా కెపాను. విను లోగా నీకో లెటర్‌లో రాసాను గుర్తు దాని మీ వకైకు ఒకటిదగ్గు ఉట్టు సేర్చేందుకు వచ్చిందని. ఆమెకు ఒక పాప కూడా వుందని ఆమె ఎంత సుందరిదనుకున్నావు? బాలా మంచిది ఎవరికీ కష్టం కలిగిం రహించలేదు. ఆమె ఒక విచిత్రమైన స్త్రీ! పాప ఎరగా రాగా ఉంటుందన్నావు. తెలగా రాదుగా. ముద్దుగా తయ్యతయ్యని మాట లతో మురిపిస్తూ తప్పటడుగులతో దాన్ని నేనూ వుండే ఆ పాపను చూస్తూవుంటే పాపకోసం ఎన్నిసార్లనైనా కదలుగో అనిపిస్తుంది. ఆమె అంటుంది." మా పాపను చక్కగా పైదరువులు చదివిస్తాను భరత నాట్యం నేర్పిస్తాను మాపాపను "కళలకు" మారు పేరుగా రూపొందించుకుంటాను." అని ఆమె అలా అంటున్నప్పుడు ఆమె స్వరంలోని దృఢత్వం, కళర్లలోని ఆశాదీపాల్ని చూస్తూ వుంటే పాపపై ఆమె పెంచుకున్న ఆశలు ఎలాంటివో అర్థమౌతవి. "పాప నాన్నారెక్కడ" అంటూ ఎవరైనా ఆమె నడగితే ఆమె మొహంలో విషాదరేఖలు అలుముకుంటాయి మోము ఎర్రబడుతుంది. ఒక విధమైన వికవిపవ్వు నవ్వుతుంది. ఆ నవ్వు ఎలా పుట్టుకుందనుకున్నావు? జీవం లేకుండా కళ్ళలో నీళ్ళను తిప్పిస్తూ గొంతును గాద్గదికంగాచేసి ఎలాగో.....పుట్టుంది అని నవ్వు కాదు రేఖా! హృదయాంతరాళలో రగిలే అగ్ని పర్వాతలకు చిహ్నాలు దీనిలోని భావం అందరికీ అర్థంకాదు అలాంటి వాళ్ళకు తప్ప ఆ నవ్వు వెనక పుట్టు అశువు అంధకార భూయిష్ఠం. అలా అటు జీవనుకొన్న వాళ్ళు తప్ప. అలాంటి ఆమెను గూర్చి పూరి గా తెలుసుకోవాలని ప్రయత్నించి విఫలురాలనయ్యాను. కానీ ఒక విచిత్రమైన రోజు ఒక మధువురాని రోజున ఆమెనుగూర్చి తెలుసుకోగలిగాను ఆమే ఎవరికో ఉత్తరం రాస్తూ సగంలోనే ఆపేసింది. ఆ రోజే ఆ ఉత్తరం ద్వారా ఆమెను గూర్చి తెలుసుకోగలిగాను ఆ ఉత్తరాన్ని నీకు కూడా పంపిస్తున్నాను చదువు."

వెంటనే రేఖ మడచివున్న ఇంకో ఉత్తరాన్ని అందుకుంది. ఆతరం చదవ సాగింది.

"డియర్ శ్రీ,

ఇన్నాళ్ళకు గుర్తుకు వచ్చినాను అనుకోకు. విచిత్రమైన పరిస్థితులలోమిమ్మల్ని వదలి ఉద్యోగరీత్యా ఇంత దూరం రావల్సి వచ్చింది. అందుకు నేను బాధపడటం లేదు. నీ నా జీవితం ఇలా..... ఇలా అవుతుందనుకోలేదు ఆశ్చర్యపడకు శ్రీ! అంతా చెబుతాను.

నేను వ్రేసింగ్ కోసం నిజామాబాద్ వచ్చాను. ఈ వూరు మా వూరికి దాదాపు రెండు వందల మైళ్ళ దూరం ఉంటుంది నా వ్రేసింగ్ టీంగుడ్ అని గెలిచి సన్నాండువెలల! ఎప్పుడూ అమ్మానాన్నలను వదలి వుండలేని నేను ఇన్ని వత్సరాలు ఎలా గడిపానో అ దేవుడికే తెలియాలి. ఆ రోజు నుంచీ ఒక యుగంలా గడిచింది ఏది ఎలా ఉన్నా తొలి ఆగదు నా ప్రాణం నిండు అయిపోయింది అ తో సంతోషం బాను అమ్మా నాన్నలను ఉన్న స్థలాన్ని చూచుకొంటూనే అ జ్ఞాపకాలతో నా మనసు ఉప్పొంగి పోయింది వాళ్ళకోసం పదిలపరిచి దూడలా నా హృదయం ఆనందంతో గంతులు వేసింది ఇన్నాళ్ళు దేనికోసం మెతే తపించానో దేనికోసమైతే అరాటం తెందానో ఆ శుభ గడియలు వచ్చాయి ఎంతో శ్రీ! నిన్ను ఆనందంలో, విచ్చి నంతోషంతో స్నేహితులకు పిత్కోళ్ళిచ్చి రైలెక్కాను ఆలోచనలతో మధురమైన ఊహలలో వున్న నన్ను రైలు హైదరాబాదుక ఇరవైగంటలకు స్టేషన్ నుండి బస్సాండుకు వెళ్ళాను బస్సు చాలా లేటుపు-దండే వెయిటింగ్‌రూమిలో నూట్‌కేస్ పెట్టబయట నుంచుని చూస్తూ వున్నాను. ఇంతలో నా ప్రక్క చిన్నపాప ఏడ్పువిన్పించింది. తిరిగి చూచాను ఒక యువకుడు పాప ఏడుపు మాన్పించలేక చచ్చ తంటాలు పడుచున్నాడు అతను ఆ పాపను ఓదార్చాలని చేసే ప్రయత్నాలు చూస్తుంటే నాకు నవ్వు వచ్చింది సభ్యత కాదని తెలిసి కూడా నవ్వేశాను ఆ వ్యక్తి నన్ను చూచి సగం చచ్చాడంటే నమ్ము బహుశ ఆ పాప తల్లి బయటికి పోయిందేమో, అయన ఆ పాప నాన్నగారేమో నను కున్నాను! ఆ పాపను చూస్తూవుంటే నాకు మడతలోయిద్దేనింది. దగ్గరకువెళ్ళి "నేనెత్తుకుంటా ఇవ్వండి" అన్నాను. అతను నాకేసి నిశితంగా చూశాడు పాపను నా చేతుల కందించి పాప ఏడుపు ఆపేశాను కూడా ఇచ్చాడు పాపను ఒళ్ళో పడుకోబెటుకొని పాలు పడుతూ ఉంటే నాకే తెలియని సంతోషమేదో కలిగింది. "చూడండి పాప మీ ఒడిలో ఎలాఇమిడిందో" అన్నాడతను పాప వైపే చూస్తూ. "మీ ఒడిలో ఇముడనందా" నేను నవ్వుతూ అడిగాను "అవునండి" అన్నాడతను అయోమయంగా "పాపకు మాటలు రావండి" అన్నాను నేను కొన్ని నెలలైనా నిండని పాపను చూస్తూ అతను నవ్వాడు - నేను బర్లిక లిపాను కానీ అయన నవ్వులో ఏదో బాధ ఏదో ఆవేదన ధ్వనించింది ఏదో మరచి పోయిన వ్యక్తిలా "నేనిప్పుడే వస్తాను పాపను మీ దగ్గ ంచు కోండి" అన్నాడు. "సరే వెళ్ళండి" అన్నాను పాపను గాఢంగా ముద్దెటుకొని వెళ్ళలేక వెళ్లే ఆ ఘనిషిని చూస్తూ వుండే "ఎంత ప్రేమో" అన్నివింది పావుగంట గడ చింది కొత్తగూడెం ఎక్స్‌ప్రెస్ వచ్చింది నేను వెళ్ళాల్సింది ఆ బస్సుకే! పాప అమ్మకాని నాన్నగాని ఎవరూ జాడలేరు ఎప్పుడు వస్తారో తెలియదు వస్తానన్న ఆయన రాలేదు పాప తల్లి అంతకన్నా రాలేదు ఏం చెయ్యాలో తోచలేదు వాళ్ళు ఎవ్వరికీ టికట్ అయినా తీసుకుందామని లేదాను ఇంతలో పాప పొట్టిది నుంచి ఏదో తెల్లకాగితం పడితా కన్పించింది ఏం చెప్పను శ్రీ! ఆ రోజు నుంచే నాజీవితంలో అపశకగడియలు ప్రారంభించాయ్

ఆ రుదులో ఇలా వుంది.....

"ఏమిండి! క్షమించండి మీరవలో మాకు తెలీదు. ఈ పరిస్థితులలో ఇలా జరిగే పరిస్థితులలో చెయ్యలేకపోయాను మీ ఋణం జన్మ జన్మలకు తీర్చుకోలేను. పరిస్థితులకు ఎదురీదే శక్తి అందగిక్కివుండదు జీవిత పోరాటంలో ప్రేమ ఒక మృగ్యమైపోయింది. నా బలి అక్కడే ఓడిపోయింది పరితమే ఈ పాప మా కుటుంబ గౌరవ మర్యాదల కోసం పాపను పెంచుకోలేక పోతున్నాము. పాప అనాదగా పెరగటము మేము సహించలేము. పాపను మీరైనా లేక ఎవరైనా పిల్లలు లేని తల్లికైనా ఇచ్చి పెంచండి. పాప జీవితానికైనా సుఖత తో పాలను ప్రసాదించండి. పాపకు జీవిత రహస్యం ఎట్టి పరిస్థితులలోను తెలియ జేయకండి

ఇట్లు,
జన్మ జన్మలకు మీఋణం తీర్చుకోలేని
ఒక మందిభాగ్యురు-

డియర్ శ్రీ! ఆ ఉత్తరం చదివాక నా పరిస్థితి ఎలా ఉంటుందో నువ్వేఊహించుకో! ఒక్కసారిగా పాప మాటుంచూదాను విశాలమైన, నిర్మలమైన, ప్రశాంతమైన పాప ముఖాన్ని బొట్టుగా ముద్దొచ్చే పాప దేహాన్ని చూస్తూ వుంటే పాపను ఎదల బుద్ధికాలేదు. అసలు రోజునకా ముందు చూడకుండా బస్సు ఎక్కాళాను ఎలాగైతే నేం నేను ఎన్నో కలలుకన్న నా జన్మ స్థలానికి. నేను చేరాలనుకున్న మాతృ భూమికి చేరుతున్నాను నన్ను నా చేతిలో ఉన్న పాపను మా వూరివాళ్ళు ఆశ్చర్యంగా అసహ్యంగా చూస్తూవుంటే ఎందుకు చూస్తున్నారో వాళ్ళర్థం కాలేదు మంచినీళ్ళ బావి వద్దకు వచ్చిన అమ్మ లక్ష్మి మాటలు విన్నతర్వాతగాని అసలు విషయం గమనించ లేకపోయాను "ఏమే పెళ్ళి వద్దని పిల్ల నెత్తుకొచ్చిందే" ఒకావిడ అంది "ఆ పెళ్ళి వద్దంది కాని పిల్లల్ని వద్దందా?" మరొకావిడ బోద్యంగా అంది. దాంతో అక్కడున్న స్త్రీలందరూ ఘొల్లున నవ్వారు ఆ నవ్వులు నా హృదయంలో దూసుకపోయాయి నాగుండెల్ని చీల్చాయి ఆ మాటల అర్థం జూస్తే వాళ్ళ దృష్టిలో నాకెంతటి స్థానమో ఆలోచించ లేక పోయాను శ్రీ! వాళ్ళు పాపను నా పాపే అనుకున్నారు. వాళ్ళలా అపోహపడటానికి కారణం నేనా వూరికి రాక సంవత్సరమని గుర్తుకు వచ్చింది. ఈ మధ్యకాలం వాళ్ళ అనుమానాన్ని బలపరచింది. లోకంతీరు ఇదే గామాలనుకున్నాను. నేనేమైనా పాప వివయంలో తొందరపడి ఓ నిర్ణయానికి వచ్చావా? అనుకన్నాను వాళ్ళు అనుకున్నట్లు నేను నిజంగా పెళ్లి వద్దన్నాను కానీ శ్రీ! నేనెందుకు పెళ్లి వద్దన్నానో కాగానే నాన్న వాకువెవ్వకుండా అలాతికి వాళ్ళకేం తెలుసు? చిన్నతనం నుంచీ బాప బార్యగా పుట్టి బాప బార్యగా పెరిగి వర కట్నం లేక బావను దూరం దేసుకొన్న నేను ఇంకొకరని ఎలా పెళ్లి చేసుకోగలనో నువ్వే చెప్పు శ్రీ! నేను సాంఘీకంగా శారీరకంగా బాప బార్యను కాకపోవచ్చు కాని మానసికంగానే నే నేనాడో బావ బార్యనయ్యాను "నేను పెళ్లి చేసు కున్నందుకే ఎన్నో విధాల తలపోసిన మా పూర్వ వాళ్ళు నాదితిలోని పాపను చూచి అంతకన్నా ఏ రీతిగా తలంచలేదను కుంటా! భారంగా బరువైన నిందను మోసూ ఇ టికి వెళ్లి అమ్మఒడిలో తల దాచుకొని ఏడ్చాను

ఎవరేమనుకున్నా ఎందరేమనుకున్నా నా తల్లి చల్లని ఒడిలో నాకు ప్రశాంతత లభిస్తుంది శ్రీ! నేను ఎందుకు పెళ్లి చేసుకో నన్నానో అ మ్మ కొ క్కి క్కరికే తెలుసు! నా బిగ్గ హృదయాన్ని ఆమె ఒక్కటే అర్థంచేసుకొంది నా దురదృష్టానికి కుళ్ళి కుమ్మిన ఎడ్డి చిక్కి శిథిలమైంది

అమ్మా నాన్నలకు పరిస్థితి అంతా వివరించి చెప్పాను ఏ తల్లి దండ్రులు తమ కూతురు శీలాన్ని నిరాధారంగా శంకి స్తారు? అమ్మ నా మాటలను నమ్మింది. అయ్యాయింగా నా కురులు సవరి నన్ను ఓదార్చింది పాపను ముద్దాడింది కానీ నా గూర్చి మళ్ళీ చిత విచిత్రమైనకథలు చెప్పుకొనే వారు బాటన్నిటినీ సహిస్తూ నా గుండె మొద్దు బారిపోయింది తల్లి ఉండీ మాతృ ప్రేమకు నోచుకోని పాపను చేరదీయడం తప్పా? పాపకు తండ్రి అయి పాప తల్లిని మోసం చేసి, చిన్నారి పాపను పోషించుకోలేని ఒక మూర్ఖునికి దూరమైన పాపను పోషించటం తప్పా? వంశ గౌరవ మర్యాదల కోసం పాపను దూరం చేసుకొన్న ఆ వింత మనుషులకు దూరమైన పాపను ఆదరించడం తప్పా? ఏమిరుగని అమాయక పాణి అనాథ కాకూడదని రక్షించటం తప్పా? ఏది తప్పు? నేనేం తప్పు చేస్తున్నానని నన్నిలా శిక్షిస్తోంది ఈ లోకం? భయం కరమైన అబద్ధాన్ని నిజమని నమ్మే ఈ మనుషుల నేమనాలి? "పాప నా రక్తం వంచుక పుట్టిన బిడ్డ అని వీళ్ళనుకుంటు న్నారని గుర్తుకు పెట్టినప్పుడు నా హృదయంలో బాద నుదురు తిరిగేది ఈలోకం నిజాన్ని తెలుసుకోలేదు. నిజాన్నినమ్మదు అలా నిమ్మింపడం నా అభిమతం కాదు. అందుకే ఏ ప్రయత్నమూ చే య లే క పోయాను. ఒక్కోసారి మానవునికిక్షణాలు వచ్చినప్పుడే అలలు అలలుగా వస్తూ వుంటాయి! ఆ అలల తాకిడికి అందరూ ఊటుకోలేరు. కొందరు నీరసంగా పడి పోతారు. మరి కొందరు ధైర్యంతో ఎదు ర్కొంటారు అయితే నేను ఏ కోవలోకి చెందినదనాన్ని కాను!

కొన్నాళ్ళు మా బ్రతుకులు భారంగా గడిచాయి నేను ఉద్యోగ ప్రయత్నం మొదలెట్టాను పాపను ఇంట్లో వుంచి బయటకు వచ్చాను నన్ను చూచి లోకం మహా ఆశ్చర్య పోయింది ఎరి బరెగేం బానని వ్యాఖ్యానించింది, అయినా నేను లక్ష్య పెట్టలేదు. నా ప్రయత్నంలో దీన మయ్యాను కాని 'మూర్లే నక్కపై తాటి కాయ పడ్డట్లు' పథ్యలోనే అమ్మబెంగతో మంచానపడి శాశ్వతంగా విశ్రాంతి తీసు కుంది. ఇక నా బాద ఏమని చెప్పుకో వాలి? ఎవరితో చెప్పుకోవాలి? కష్టాలకడ లిలో ఈదగలిగే శక్తి నాకెక్కడున్నది? భగవాన్! ఏమిటీ పరీక్ష. అమ్మకర్మలు కాగానే నాన్న వాకువెవ్వకుండా అలాతికి వాళ్ళ దగ్గరకు వెళ్ళిపోయాడు తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడప టానికి నన్ను అశాంతిలో ముంచి నాన్న వెళ్ళి పోయాడు శ్రీ! నాన్న కూడా నన్నన్యాయంచేశాడు! ఇంకేం చెప్పను శ్రీ! నా బాధ! నా పరిస్థితి ఎలా వుంటుందో ఒక్కసారి ఊహించుకో! ఒక ప్రేమ పులుల్లాంటి లోకుల మాటలు! మరో ప్రక్క మాత. విశ్వ వియోగం! మరొ ప్రేమపుచేతులు బాపే చిన్నారి పాప! అబ్బా! భరించలేక పోయాను ఇలాంటి పరిస్థితి ఎవ్వరికీ రాకూడదు

గుసపాలాంటి మాటలతో గుండెల్ని చీల్చే ఈ లోకానికి నేనేం దోహం చేసాను శ్రీ! నేనేం దోహం చేసాను? నేనెప్పుడూ దానికి దూరంగా ఉండాలని ప్రయత్నించానే! ఒంటరిగా బతుకాలని కోరుకున్నానే! అయినా ఈ లోకం నా దగ్గరకు రావాలని ఎందుకు ప్రయత్నిస్తోంది? బలహీనురాలయిన స్త్రీ అంటే ఈ సమాజాని కెందుకింత అలుసు? సహాయం శయకిపోగా. సానుభూతి చూపకపోగా నన్నొక అట బొమ్మగా ఎందుకు ఈ సమాజం భావిస్తోంది? మగవాళ్ళకు ఎందుకు నేనంటే లోకువ? ఎందుకు నన్నలా గ్రుచ్చి గ్రుచ్చి చూస్తారు? నన్ను చూచి ఎందుకలా వికిలి నవ్వులు నవ్వుతారు? అసలింకా నేనేం తప్పుచేశానని, ...ఇక ఆలోచించలేను శ్రీ! ఈ సమస్యాన్ని గూర్చి ఆలోచించలేను అలా ఆలోచించడం కూడా అవివేకమేమో!!!

ఏది ఏమైనా ఎంత బాధలో వున్నా పాప ముఖం చూస్తే నాకు ఒక విధమైన ప్రశాంతత లభించేది పాపనవ్వుచూస్తూ వుంటే నా స్మృతులన్నీ గాలి కెగిరి పోయేవి నా హృదయంలో ఆనందం పరుగులు తీసేది "నాకు పెళ్ళయివుంటే నా లాంటి పాపే వుండేది" అనే అనుభూతి నన్ను సంతోషంతో ప్రేమరపించేది పాపను నా గుండెల కద్దుకొని అలా ఎంత సేపు వుండేదాన్నో నాకే తెలీదు ప్రకృతిలోని పచ్చని ప్రతి శ్రీ మాతృ స్థానాన్ని కోరుకుంటుంది ఆ స్థానం కోసం పరితపించని స్త్రీ ఎవరు? అది లభించని వాడు తాను పడే ఆవేదన అంతా ఇంతా కాదు. కానీ లభించిన పెన్నిధిని కూడా కాలదనే వాయిఖరిగుంటుంటుకు ఈ పాప తల్లి కార్యాలం కాదా?

పాప నా గుండెల్ని చీల్చుకొని పుట్టిన పోయినా నా గుండెల్ని అడుగుచుది పాప నాలో నుండి రాకపోయినా నాతో కలసిపోయింది పాపను చూచి మురిసి పోవని క్షణంలేదు. గర్వంలేని ఘడియ లేదు పాపను చూస్తూ వుంటే ఎంతటి కఠిన గుండెలైనా కరగిపోతాయి ఎలాంటి ఉత్తరంభాగ్యమున సున్నవాడు.

పూర్వకవి విరచిత ప్రబంధములకంటే తన కృతి ఉన్నతమైనదిగాను, శ్రేష్ఠమైనదిగాను వినూత్నమైనదిగాను ఉండాలయనను పంతం తోనూ తీర్చదిదిన మనోజ్ఞ కావ్యరాజమ.

పీఠికలో నారాయణకవి కన్న పతిభక్తను గురించి విశదీకరించుచూ నొక సీసము సంతరించివాడు దీనిని బట్టి యితడు ఖచ్చితలోనే గాక. కీర్తిలోను దానములోను, సూర్యమలోను పతిభక్తి గడించినవారిని స్పష్టమగుచున్నది ఇతడు "దుర్గాదేవి మంత్రతంత్ర సంపాతాసకరణ స్వతంత్రుడు" దట అ ఆశ్వాసాంత గద్యలో "విస్సాయ కవ్వ సిద్ధ్యాక్షర చాతుర్య నిస్తంద్రుడు" అని చెప్పుకొనినాడు చిత కవితా ప్రతిభా శాలియాడ

ఈ "హంస వింశతి" కొండఱు పండితమన్యులు క్షుద్రకావ్యమని నిరసించుట కదు. ఇది కొందరపాటు విమర్శ కాగలదు. ఇంతే దీనిని అమూలాగ్రము చదివిన యెడల యీ కావ్యపు పోకడ ఉద్దేశ్యమును కలిగించక మానదు. శ్రీముద్దుల పల్లి వేంకట సుబహ్మణ్యముగారి మాటలలో "నారాయణ మాత్యుడు ఆలోక సామాన్య ప్రతిభాసంపన్నుడు అనుపమాన వేదాంతపతి గలవాడు అచంచల భావనా అ ధారణ మైన సరస కవితా ధారకలవాడు ఏ శ్రవ ణ సుఖ్యకు. భాషా, భావ దారిద్ర్యము లేనివాడు. అతి పొడుగు" బట్టి పత్యయముగల కవిరాజు [illegible] సాంప్రదాయిక పద్యప్రబంధ రత్నము యీ హంసవింశతి ఇందలి పద్యములు పటుతోన భవిష్యత్ అన్న ఎడ సిపర్యమును లేదు

ప్రబంధములువర్ణనలచే సంపుష్టీకరించబడుట ఉండలెరిగిన విషయము. వర్ణనా జాహుళ్యముచేతను పొడగాలే విన్యాసము చేతను యెన్నో వూర్ణ కల్పములు విరాజిల్లుచున్నవి కాని యిది యిన్నిటికి మించి నటు నాయకుడిన సగుటచే యిందలి వర్ణనలు పొడగునవి చమత్కృతితో ఒప్పునవి ఇన్ని వర్ణనా చమత్కృతులు ఒక్క ప్రబంధములో కానరావు వర్ణనలన్నియు నవ్యత్వమునకు నిలయములై తనిన వియ మనోరంజకముగా భాసిలుచున్నవి

స్త్రీని మనోహరమునుకూడా పద్యములో, గద్యనామములలోను గ్రంథ నామములతోను అక్షర గుణింతములతోను, నడుల పెట్టి తో ను, గమములతోను మనులతోను ఉపచమించి దీ సిన అసాధారణ, అనన్య, అవ్యక్తి, అపూర్వ పద్యనల కిరవే యాద్యుడు. కవిసార్వభౌ ఉక్కి శ్రీ వరనే యీతని కవిత్వమునకు కీర్తిని, పుష్టిని, తుష్టిని, ఔన్నత్యమును యివ్వగలదు.

నవరస భరితమైన యీ కావ్యము ప్రతి పద్య రమణీయకము. ప్రతి పుట్ట మనోరంజకము, ప్రతి కథా మనోహారిత్వము. ప్రతి పద స్వారస్యము ప్రతి వర్ణనా చమత్కారత్వముతో నిండి నహృదయ హృదయాహ్లాదముగా నున్నది

కథ చిత్రా మాతము. ఒ తిలోగుడను రాజు ఒకతోగిరాలివల్ల హేమావతిపొంది భర్తమునకా కృష్టుడై, ఆపెను లొగిపవ దలచినాడు తిలవతిలంపున హేమావతి భర్త విష్టుదానుడు. విదేశములకేగుడు. తన పెంపుడు హంసతో తన యింటిని. తన యిల్లాలిని చూచుచుండమని చెప్పి. నెడ లేను జదే తరుణమని తి తలోగుడు హేమయను దూతికద్వారా తన యాసిక్తిని వెల్లడింప, హేమావతియు జనపతిమీది వలపుచే పీకటికాగానే నర్వాభరణ భూషితయై బయలుదేరగా పెంపుడు హంస 'గంధాడ కర్చిన యమ్మ లొంతాడ నేర్వవలె' నని యొక కథ వినిపించు లోపలనే కోడికూత వినవచ్చుటయు అనువంగమున కరరోధ

ఐ. సాయిబాబా

మేర్పడుటయు జరిగెను. ఇదే విధమున యిరువది కథలను హంస ఎఱిగించుట, ఆ మదువాడు, హేమావతి భర తి రి గి వచ్చుట జరుగును. అ తదువరి హేమావతి పరపురుషానక్తిని విడనాడుట జరుగును హంసదెప్పన యిరవది రాత్రుల కథలతో కూడినది కాబట్టియే దీనికి హంస వింశతి అను పేరువచ్చినది

నారాయణా మాత్యకవి రచన బహు లలితము. విలక్షణము. సరసము. ప్రసన్నము. చక్కనైనది.

పక్షయానంబుతో నాగచక్రకుచలు
విలువుగనులతో దేవనీల కచలు
నాతి మృదుగతి చపలేక్షణములు కలిగి
ఎందు మీదెడగాడె పూర్తేందు వదన.

ఎంత మాదుగల పద్యమో దీనిలావుచే చెప్పుచున్నది దేవతలు నాగలోకములోను నాగకన్యలు భూతాళలోకములోను ఉండుటకు తారణము. ఎంత సులలితముగాను. ఎంత భావ గాంభీర్యముతోను చెప్పినో చూడండి

పతి నిదయపట్టు నడచెడి
సతియు పతివ్రత యటంచు సజ్జను లనుచు
బతి బర వారలఁ గూడగ
నతి జారులఁగూడఁ తొడగె నతతము
నతికి పతివ్రతా ధర్మము ఎండదగిన

వేడ్కన్ శయని నమర్థించుట సమంజసము. నముచి దేము. తాని దస్మిత్రమును నమర్థించు నటు నమరించియు పతి సంచరించు మార్గమునను నతి సంచరించునని చలోక్తియిట హంతార్థము వ్యంగము స్ఫుటము, ధ్వని రమ

కనుకు తళుకు లొలుకు కాంత ముద్దు గళఁబు
తరము తరము తరము దరము కరము
బాలు మీలలోలు వనజాక్షి కన్నులు
పారి పారి సార వారనములు.

పై ఆటవెలదిలో కంఠము కన్నులు వర్ణింపబడినవి కంఠము శంఖము పరమ గాను కన్నులు పద్మ సామ్యములుగాను ఉత్ప్రేక్షింప బడినవి. ఈ పద్యములోని అర్థ. శబ్ద చిత్రణములు సుమనో మనోహరములు. చమత్కార భావ భాసితములు.

కతి తురగ రథ బలోర్వీ
సురభూవర వైశ్య శూద్ర శుభనోదమవో
వరణ చయ శేయ తరుణీ
పురుషో వవనాది గరిమఁ బురమతి
వెంయన్.

పై కందము పురవర్ణన తెల్పును. ఇంత చిన్న పద్యములో నగరములోని వస్తుతతిని యేకరువును పెట్టి. సంక్షిప్తముగా, ముచ్చటగా, సరసముగా సూచించినాడు. కంద పద్య నిర్మాణములో తిక్కనకు సమముడు. ప్రతి కందము వేగవంతము గను. సరళముగను, రసాత్మచిత బంధముగను, భావ వెలితిలోను సాగును.

ఈ పొత్తమునిండా ప్రాచీన కవులు పోయిన పోకడలేగాక, వారికంటే మిన్నగా కూడ పోయిన పోకడలు మనము చూస్తాం. ముఖ్యముగా వేంకటకవి శ్లేష బిగింపుతూ, యమకపు వటులూ యితనికి చక్కగా నచ్చినవి తాలోలు. ఆయన సొబగులను తన కవితలో పొందువరచుకొనినాడు.

జగమెఱుంగు రంగు జగమెఱుంగు;
వనిత మేలుకొక్క వనితమేలు;
వృతులకుచము లొఱయఁ బృతుల కుచము
అలరుఁగొమ్మఁ దెగడు నలరుఁగొమ్మ.
మొదలగునవి హృద్య తమములైన శ్లేషానుగత యమకములు.

రచనలో సంస్కృతమయిన పాట్టినా తెనుగు కూర్చినా ఎబ్బెట్టుగాను విశేషించి అన్యయ కాతిస్పష్టతి లేకుండాను ఉంటుంది. సంస్కృత పదములు నాతికతినమై, శబ్ద లంకారశోభితమై ప్రశస్తంగాను, ప్రౌఢముగాను. షాకదకీ పాకములో పాకిన దీతని కవనము.

హంస వింశతి ప్రబంధమేకాదు, ఒక నిమంటువు కూడ. విజ్ఞాన వర్ణనలను, తన పాండిత్యములకు యిది నిదివంటిది. పాలంకారముగా, సాహిత్య స్ఫోరకముగా, పాంగోపాంగముగా, సరస సుందరముగా రచింపబడిన కావ్యరత్నము యీ హంస వింశతి.

"బరకగా ఉండే
పాత కాలపు
పళ్ల పొడులు
మీ చిగుళ్లకు పళ్లకు
చెరుపు చేస్తాయి..."

కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడు కోండి. చెడు శ్వాసను అరికట్టండి !

పాతకాలపు బరకగా ఉండే పళ్ల పొడులు మీ చిగుళ్లకు, దంతాలకు చెడుపు చేస్తాయి, పళ్లపై మరకలే ఎనామెలను అరగదీస్తాయి. కాల్గేట్ టూత్ పౌడరు అతి మెత్తగా ఉంటుంది. దాని లోని మరుపు చెడు పదార్థం మీ పళ్ల మీది పాచి పొరలను తొలగిస్తుంది. వాటిని తెల్లగా శుభ్రంగా చేస్తుంది. అతి మీ చిగుళ్లను మృదువుగా తోముతుంది. కాల్గేట్ లోని సుస్కులమైన నురుగు నిండు తత్య పళ్ల సందుల లోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను, దంతక్షయ కారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. అందువల్లనే, కాల్గేట్ టూత్ పౌడరు చెడు శ్వాసను తక్షణమే అరికట్టి, దంతక్షయమును నివారిస్తుంది. దాని చల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు చూడండి

...పొడుపైన
అధునాతన దంత సంరక్షణ
ఉండగా, పాత కాలపు
పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం,
ఎకానమీ సైజు కాల్గేట్ టూత్
పౌడరు కొనండి ఈ నాడే!
నెలల తరబడి వస్తుం
దొక డబ్బా!

...పళ్లపొడి తడిక వంటకం
కోసం వాడండి,
కాల్గేట్ క్రమముగా
మూసివుంచి పట్టిన
కాల్గేట్ టూత్ బ్రష్

COLGATE
TOOTH POWDER
ECONOMY SIZE

వృత్తి కళాకారుల సంక్షేమానికి సంస్థ

—పోరా కూచి సాంబశివరావు

గడిచిన మూడు నాల్గు దశాబ్దాల నుంచి తెలుగు దేశంలో ఔత్సాహిక నాటక రంగం విలువ వృత్తి నాటక సమాజాలు సంపాదించుకోలేక పోయాయి. పూర్వ కాలంలో నటకుని కున్న హీన సాంఘిక ప్రతిపత్తి ఇంకా అమలులోనే వుండి వృత్తి నాటక నాటులకు అది వీడలేదు అందువల్ల వృత్తి నాటక రంగానికి కళాకారులు కళా రంగంలో ఇంకా మిగిలి పోయాయి

నేటి ప్రజాస్వామ్య యుగంలో సామాజిక విలువలు మారాయి వృత్తి నాటక సమాజాలకు, రంగస్థల కళాకారులకు సాంఘిక ప్రతిపత్తి, సాంఘిక విలువలు హెచ్చాయి. విస్తృతంగా పెరుగుతున్న సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలకు రంగస్థల కళాకారుల అవశ్యకత కూడా మిన్నంటింది ప్రభుత్వాలు వారి కళాసేవ గుర్తించి నేరుగ ప్రదానాలు నగదు బహుమతులు యిచ్చి సత్కరిస్తున్నారు. వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన అకాడమీల రంగస్థల కళాకారులు ఇతోధిక సేవ జేయడానికి తోడ్పడుతున్నారు.

నేటి పరిస్థితుల దృష్ట్యా, రావలసిన మార్పు కొంతవచ్చినా పూర్తిగా రావలసిన పరిణామాలు రాలేదనే చెప్పాలి ప్రభుత్వ మంగా ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం 1970 డిసెంబరు 19, 20 తేదీలలో రంగస్థల కళాకారుల మహాసభలు జరిపింది. ఈ సభలలో నాటక రంగంలోని వివిధ కళాకారులు నురలి కంపెనీల కళాకారులు పాల్గొన్నారు నాటకానికి జరుగుతున్న ద్రోహం. అన్యాయం నటీ నటుల ఇక్కట్లు సభలలో వివరించారు పోలీసు జులుం, పన్నులు. ఈతి బాధలు ముఖ్యంగా పరిశీలించవలసిన సమస్యలు.

ఈ రంగస్థలకళాకారుల మహాసభలలో "గీతా" ఉద్భవించింది దీనికి గీల్డ్ ఆఫ్ ఇండియన్ థియేటర్ ఆర్టిస్ట్సు అని అంగ్లములో పేరు ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ మొట్ట మొదటిసారిగా ఉదయించింది ఈ సంస్థకు శ్రీ సి నాగభూషణం రంగ స్థల సినీ నటుడు అధ్యక్షులుగాలు ఎన్నికైనారు. నటన. దర్శకత్వం, ప్రచారం. దుసులు నాటక రచన మొదలైన విభాగాలలో నిష్ణాతులైన వారిని సభ్యులుగా నియమించి యీ "గీతా" కార్యక్రమాలు జేపట్టు తుంది

ఈ సంస్థ ముఖ్యోద్దేశ్యాలు అనేకం రంగస్థల కళాకారులలో ఐకమత్యత, క్రమ శిక్షణ, సంక్షేమ పథకాలు. హక్కులకు పోరాడి కష్ట సుఖాలు సమస్యలు సంఘటితంగా పరిష్కరించుకునే వేదికయూనియన్ పద్ధతులు. ఈ సంస్థయొక్క పథకాలు. విదేశాలలో సాంస్కృతిక రంగంలో అనేక గిల్డ్స్ ఏర్పడి వున్నాయి. ఇవి తమంత తాము స్వయం పోషకాలుగా వుండి, తమ సభ్యులకు ఎనలేని సేవలేస్తున్నాయి. ఇదే విధంగా ఈ రాష్ట్రంలో ప్రథమంగా ఏర్పడిన యీ సంస్థకు "ఈ వ్యాసి రచయిత" ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు

ఇదే విధంగా యీ మధ్య న్యూఢిల్లీలో ఏర్పడిన భారతీయ నాట్య సంఘ్ కన్వెన్షన్‌లో "అఖిల భారత గీతా" కూడా ఉదయించింది ఈ జాతీయ సంస్థకు సేవనల్ స్కూలు ఆఫ్ డ్రామా, న్యూఢిల్లీ యొక్క డైరెక్టరు ఇ అల్కాజీ అధ్యక్షులుగా ఎన్నికైనారు అన్ని రాష్ట్రాలలో కూడా "గీతా" రాష్ట్

ఎవరికధ?

(8వ పేజీ తరువాయి)

ఈరు గడియన నా ఉద్యోగపు అపాయింట్ ఆర్డర్ వచ్చింది నా సంతోషం ఏమని చెప్పను? తెలివారి పెద్దే బేడా సర్దుకొని ఈ వూరొచ్చాను ఇక్కడ ఈ వూళ్ళో చుట్టుపట్ల ప్రదేశాలు వాతావరణం ఎంత తక్కువగా వుంటుందనుకున్నావు? కవులు, రచయితల హృదయాలకు అనువైన ఈ వూళ్ళో నా జీవితం సాఫీగా సాగుతుందనుకున్నాను

ఈ వూరు వచ్చినుండే నిశాంతసాగర్ నుండి వచ్చే చిన్న కాలువ ప్రవహిస్తుంది ఈ కాలువ, చుట్టూ పచ్చగా హాయిగా తలలూపే పొలాలు కన్నిపాయి ఆ పొలాల వెనుక చిన్నచిన్న గుట్టలు ఆ గుట్టల వెనుక చిట్టడవి. మూడు నాలుగు వుంటాయి! పచ్చపచ్చని పొలాల గట్టుమీద నల్లని ఏనే రాళ్ళలాంటి రాళ్ళ వెంట పాప నేను కలసి సరదాగా తిరిగే కాలం!! ప్రతి రోజు సాయంత్రం అలా తిరిగి పోవడం నాకు పావకు అలవాటుగా మారిపోయింది.

నా జీవితంలో మలుపులు, మజిలీలు ఇంతటితో ఆగిపోతే బాగుండుననిపిస్తోంది నేనిప్పుడేం కోరను అంతకన్నా ఎక్కువ ఈ ప్రశాంత నిలయంలో, చల్లనైన పాప చిరునవ్వులతో నా జీవితం ఇలాగే గడచి పోవాలి!

కానీ ఇక్కడి వాళ్ల అమాయకంగా "పాప వాళ్ల నాన్న ఏదమ్మా" "మీఅమ్మ నాన్నలను వదలి ఇంతదూరం ఎలా వచ్చావమ్మా" అని అడుగుతూ వుంటే గాయంపై కారం చల్లినంతా బాధేస్తుంది!

ఏం చెప్పను శ్రీ! పాపకు అమ్మా నాన్నా లేరు. వాకు అమ్మ నాన్నలేదు. వాళ్ళు మమ్మల్ని ఏకాకులను చేసి దూర మయ్యారు! కానీ వాళ్ళకేం సమాధానం చెప్పను? ఏదో ఒకటి చెప్పాలి చెప్పక తప్పదు. పాప నా బిడ్డ కాదని దొరికిన శిశువని చెప్పనా? అలా చెప్పి పాప జీవితాన్ని మళ్ళీ వక్రంగా చిత్రించనా? పాపను అనాథగా ఎలా చేయగలను? అందుకే "పాప నాన్న మిలిట్రిలోకి వెళ్ళాడు" అని చెప్పాను. అందుకు ఆ పల్లె ప్రజలందరూ ముక్కుమీద వ్రేలేసుకున్నారు "అయ్యో! ఇంత చక్కని ఇల్లాలును, ముద్దులొలికే పిల్లవాడిని వదిలి ఎలా వెళ్ళారమ్మా" అంటూ నన్నే ప్రశ్నిస్తే నేనేం చెప్పగలను? నా కండ్లలో తిరిగే నీళ్ళను చూచి వాళ్లేం అర్థం చేసుకున్నారో "పూర్కో తల్లీ! నీకు సుఖపడే యోగం లేదు" అంటూ ఓదార్చే వారు. అవునుశ్రీ! నా జీవితంలో సుఖపడే కాలేదు. ఆగీత నా నొసట లేదు సుఖం అనే పదం నాకు అకాశ కుసుమాలాంటివి అదిఅందని పండు దాన్ని నేను కోరకోలేను అది నన్ను చేరకోలేదు నాకు సుఖపడే యోగం లేదు- నిజంగా లేదు శ్రీ నాకు సుఖపడే యోగం లేదు.

ఇక్కడ ఎక్కువ చదువుకున్నవాళ్ళు లేరు. మేము అద్దెకు [illegible] ఆయనే ఈ వూళ్ళకి పెద్ద! ఆయన [illegible] హైదరాబాదులో [illegible] చదువుతోంది. అప్పుడప్పుడు [illegible] ఇక్కడకు వస్తూ వుంటుంది [illegible] ప్రశ్నలతో వేధించడం [illegible] అందంగా వుంటుంది పేరు ఇందిరమా ఇద్దరికీ ప్రగాఢ స్నేహం కల్గింది.

ఇక్కడి వాళ్ళకు నా గత-జీవితం ఏం తెలీదు. ఎందుకైనా మంచిదని నేనొక్కే ఉపుడు ఓ పల్లె పూనిలి చదివి నేను కొన్నాను. అదే నన్ను రక్షించింది ఆ పూనలు చూచి నేను నిజంగా పాప తల్లినే నమ్ముతారు పిల్లు అలా నమ్మకం వల్ల నా బతుకు బరువు తీరింది కూలాల్లాంటి మాటల నుంచి తప్పించుకున్నాను.

అయినా నేను పాప తల్లిని ఎందుకు కాకూడ్రీ? నాకు మాతృ స్థానాన్ని అందులోని మాధుర్యాన్ని చవిచూపించిన ఆ చిన్నారి మూరికి నేనెందుకు తల్లిని కాను? జన్మాన్నిస్తేనే తల్లికాని పెంచితే తల్లిని కానా?

దుఃఖసాగరంలో ఉన్న నాకు ఆనందపు నావ పాప! ఎడారిలో వున్న నాకు ఒయాసిస్సులాంటింది పాప! నాలోని హాలాహలాన్ని కప్పివుచ్చే అమృతం పాప నా గుండెల్లో మండే మంటలకు గంగా జలం పాప! అలాంటి పాపకు నేను తల్లినే లోకం అనుకున్నట్లు పాప నా బిడ్డే. పాప లేకపోతే నేను బ్రతుకలేనుశ్రీ! బ్రతుకలేను.

వుండుశ్రీ! పాప ఏడుస్తోంది ఓదార్చి వచ్చి మరి రాస్తాను.....ఏవ

* * *

ఆ ఉత్తరం చదివిన లేఖ మనస్సు బాధతో నిండిపోయింది ఇంద్రలోచనిసిళ్ళు వచ్చాయి ఆ ఉత్తరాన్ని నెమ్మదిగా మడచి స్నేహితురాలు రాసిన మరో ఉత్తరాన్ని అందుకుంది

"లేఖా! ఇంతవరకు ఆమె రాసుకొన్న ఉత్తరాన్ని చదివి బాధపడుతుంటావు. కానీ ఇంకా ఆపు దినగాధ బాలావుంది కానీ ఆమె కోరుకున్నట్టు ఆమె జీవితంలో మలుపులు మజిలీలు అంతటితో ఆగిపోలేదు ఆ తరువాత ఆమె జీవితంలోషరోన్ ముఖ్య ఘట్టం ఆవిర్భవించింది తలంచుకుంటేనే గుండె నరనరాల తాగి ఆవిరై కన్నీళ్ళలా బయటికి వస్తాయి.

[illegible]లో ఎన్నో కళలు, [illegible] వున్నాయి వాటికి పుట్టినిల్లే అందు కామె పూర్వజన్మంలో ఏం పుణ్యం చేసుకుందో తాని ఆమెలోని వ్రత అజువు బాధతో విషాదంతో నిండి వుండేది. "నేను బ్రతికేది పాపకోసమే" అనేది బాధగా

ఆమె చక్కని ప్రకృతి దృశ్యాలనెన్నో చిత్రించింది ఆమె చిత్రాలను చూస్తుంటే ఏన్నో భావాలు కలుగుతాయి ఏవో గూఢార్థాలు ఇమిడి వుంటాయా చిత్రాలో తుదిరూపు చూస్తే వాటిలో కూడా విషాదమే గోచరిస్తుంది

వీణ వాయిస్తు వుంటే ఆమె మీదేది వీణకాదు. ఎదుటివాళ్ళ హృదయాలు అన్నంత దూరంగా వుండేది హృదయ దూరంగా మోగే ఆ వీణ చుట్టూ ఆవశ్యకతలు వలదు కానీ ఆమె జీవితంలో అన్నీ అవశ్యకతలే!!

ఆమె పాడుతూ వుంటే శ్రోతలు మైమరచి పోతారు కోకిలను మరిపించే వధురస్వరం మళ్ళీమళ్ళీ వినాలనిపిస్తుంది. ఆమె పాడే పాటలన్నీ ఆమె రాసినవే

ఆమె స్వరం లేదేలా గొంతులూ సెలయేరులా ప్రవహిస్తూ శ్రోతలకు తేనెలు కురిపించేది కానీ రేఖా! ఆమె పాడే పాటలన్నీ విషాదగీతాలే! ఒక్కొక్కపాట పాడుతూ వుంటే ఒక్కొసారి ఆమె కంఠంలోంచి నీళ్ళు కారినేవి గొంతు బొంగురుపోయేది "ఇకనేను పాడలేనండి" అంటూ లోపలికి వెళ్ళిపోయేది ఆమెలో ఎందుకంత విషాదం మూర్తీభవించిందో అప్పుడర్థమైంది నాకు

ఏదో రాయబోయి ఏదో రాస్తున్నాను ఆమె రాసిన వుత్తరం "ప్రాణ ఏడుపుతో ఆగిపోయింది ఆ తరువాత జరిగిన భయంకరసంఘటనలువాచేతలోరాయాల్సి వస్తుంది చేయి వణుకుతుంది గుండె నిబ్బరించుకొని చదువుకో!

ఆ తరవాత ఒకనాడు నన్ను "పాప ఎలాగో చేస్తున్నదని రమ్మని" పిలిచింది. నేను వెళ్ళాను పాపకు ఏమయిందో కాని పిచ్చి చూపులు చూస్తూ గ్రుడ్లు తేలవేసింది ఆ దృశ్యం చూచి నాకు భయమేసి కావును పిలిచాను "ఏమైందమ్మా" అంటూ వచ్చి చూచారు నాన్నగారు ఆయన మోము కూడా భయంగా అదోలా మారిపోయింది. "వుందమ్మా. శాస్త్రిలగారిని పిలుస్తాను" అంటూ వెళ్ళారు. కాస్సేపటోనే శాస్త్రిల గారు వచ్చి చూచారు మేమందరంగుమ్మిల్లో ప్రాణాలను పెట్టకొని వున్నాము అయన ఏమేమో చేశారు పాపనోటో ఏదో పనరు పోశారు, కానీ కాసేపటికి ఆయన కూడా చెదరి విరిశారు. దాంతో మంచి డాక్టర్ కోసం వయత్నించాము, కానీ ఎవరూ దొరకలేదు పట్టణపు ఆడంబరాలకు అలవాటు పడ పెద్ద డాక్టర్లు మా పల్లెలకు అందుకు వస్తారు చెప్పు! బీద రోగుల స్థితి వారి కెందుకు?

ఏది ఎలాగైతేనేం రేఖా! సమయానికి మంచి వైద్యం జరగకనో లేక విధిఆమెపై పగ బూనటం వల్లనో పాప... పాప... ఎలా వాయను రేఖా ఎలా రాయను? పాప ఆమెను వదలి శాశ్వతంగా వెళ్ళిపోయింది.

పాప ప్రాణం అనంత వాయువుల్లో లీనమయిందని తెలియగానే ఆమె స్పృహ తప్పి పడిపోయింది. కొన్ని నెలలనా మాతో నగా లేని పాప దూరమైతే మాకే ఎంతో బాధగా వుంది ఇక ఆమె స్థితిని నేనేం వర్ణించను? అందరం ఆమె చుట్టు కాచుకొని వున్నాము కొంచెం సేపటికి ఆమెకు స్పృహ వచ్చింది మమ్మలను నింపాదిగా చూచింది ఆ చూపులలో విషాదం లేదు బాధ లేదు నిర్వికారమైన చూపులవి అలా చూచి చూచి ఒక్కసారిగా పెద్ద పెట్టున విరగబడి నవ్వింది మాకు భయం వేసింది "పాప పాపా! పాప్పా," అంటూ ఆనందంతో కేకలు వేశాం. అంతలో మా అందరినీ చూచి మొఖాన ఏడ్చింది "ఏం చేశానమ్మా పాపా! నేను నీకేం అపకారం చేశాను? అందరికీ చెడ్డనటు నేను నీకు కూడా చేదయ్యానా" అంటూ తలగోడకు బాదుకొంది వెయింత అవేనా వినలేదు మమ్మ దూరంగా నెట్టేసింది ఆమె స్థితి ఇలా వుండగానే కొందరు పెద్దలు మిగతా కార్యక్రమాలు చేయసాగారు పాప శవాన్ని శ్మశానానికి కొనిపోయే ఘడియ వచ్చింది అప్పుడు ఆమెస్థితి మరీ విపరీతంగా తయారయింది ఎంతోమందిస్త్రీలు బలవంతంగా ఆవి పట్టినాఆగలేదు పాపశవాన్ని ఎన్నో సార్లు తన చేతులోకి లాక్కొవాలని ఎయత్నించింది ఆ ఘడియలుకు డా వూపిరయ్యాయి అందరం ఇంటికి వచ్చాము. ఆమెను అతి ప్రయాసపీద ఇంటికి తీసుకొని వచ్చాము ఎన్నో ధైర్యవచనాలు చెప్పసాగాం ఆమె విన్నించుకునే స్థితిలో లేదు ఎప్పుడో పిచ్చిదైపోయింది పిక్కటంగా నవ్వడం పిక్కటల్లా పగలకొట్టడం చేయటం బిగ్గరగా రోదించడం ప్రారంభించింది ఆ దృశ్యం నన్నెంతగా కలచివేసిందో నేనెలా వాయను? అలాంటి దయనీయ స్థితి ఏ స్త్రీకీ రాకూడదు భగవాన్! రాకూడదు?

కొంత కాలానికి ఆమె మామూలు మనిషి అవుతుందని మేమంతా ఆశించాం ఆ కొద్ది కాలం మహోన్నతమైన సహనాన్ని ప్రదర్శించి ఆమెకు సేవచేయాలని నిశ్చయించుకున్నాం అలా నిశ్చయించుకున్న వారిలో గామశ్రీలుకూడా ఉన్నారు

రెండుమూడు రోజులు గడిచాయి ఆమె ప్రవర్తనలో ఏమాత్రం మార్పురాలేదు స్థలం మార్పుకొనాం ప్రయత్నించాం. కాని ఆమె ఇందిసంగతులే మరచి తెలియవు కేవలం ఒకనాటి సాయంత్రం ఆమె ఏదో ఆలోచిస్తూ అకస్మాత్తుగా లేచి పరుగు లంకించుకుంది. మేమంతా వెంబడించాం. కానీ ఆమె మాకు అందకుండా మహావేగంగా పారిపోసాగింది అలా పరుగెత్తుతూ పరుగెత్తుతూ దేను మధ్యకాంచి పోసాగింది "పట్టన్నా పాపా" అంటూ విశ్వతంగా అరుస్తూ గుట్టలనదాటి పోసాగింది. పాపలేదులు ఆమెను వెంబడించారు అదే వేగంతో ఆమెను అనుసరించారు కానీ ఏం రాయాలి రేఖా! ఆమెను రక్షించలేకపోయారు ఆమె పరుగెతి పరుగెతి ఊరి బయటనున్న చెరువు కట్టమీదకి చేరింది అంతే. దాంతో ఆమె కష్టాలు శాశ్వతంగా తొలగిపోయాయి.

మా పాలేరులు కర్తసిర్తమైనఆమెశవాన్ని పట్టుకొని వచ్చారు ఊరంతా గొల్లున ఏడ్చింది కానీ నేనుకూడా కన్నీరుపాలిని రేఖా! అందుకే ఆ దృశ్యం చూచి కూడా ఇలా వుండగలిగాను రేఖా! ఆ తర్వాత జరిగిన భయంకరమైన సంఘటను ఎలా వాయను? నేను వ్రాయలేను. రేఖా వాయలేను ఈ వుత్తరాన్ను ఇటు నీ-శోభ

ఉత్తరం చదివిన రేఖ భయంతో వూగిపోయింది. ఆమె కండలోంచి కన్నీరు మున్నీరుగా కారుతున్నాయి!! అప్పుడే వచ్చిన ఆమె అన్నయ్య "ఏమైందమ్మా ఏమైంది" అంటూ ఆమె భుజాలనుపట్టుకొని అడిగాడు. ఆమె తెప్పరిలి "ఏంలేదు అన్నయ్యా! ఏం లేదు" అంటూ కన్నీరు తుడుచుకుంది కాస్తా స్థిమితపడుకుంది అతను టేబుల్ పైనున్న కాగితాలను వింగా చూస్తూ "ఏమిటమ్మా ఇది! నువ్వు వాసిన కథా" అంటూ అడిగాడు ఆసక్తిగా "ఇది నా కథ కాదు అన్నయ్యా! నా కథ కాదు ఇది ఎవరో కథ" అంటూ ఆ కాగితాలను అతని చేతికిచ్చి ఏడుస్తూలోనికెళ్ళింది అతను ఆశ్చర్యపోతూ ఆ కాగితాలను విప్పాడు ఆ దీనగాథను చదువుకోసాగాడు

మీద ముద్దుపెటుకొన్నాడు అగ్నిజ్వాలల నుంచి బయటపడటు అతని కౌగిలివిడిపించుకొన్నా

"సొలే... ఇప్పుడు బెచ్చగా వుందా?" అన్నాడు

"అ... బాగానేవుంది"

"మరి నాగరిక ప్రపంచంలోకి కదులుదామా?"

"నీతో - గ్రహాంతరానికి రమ్మన్నా సిద్ధం,"

"అర్థదారిన పోదాం. మంచులోంచి నలుగురు నడిచే దారి వద్దు"

"ఏదన్నా తోడేలో ఎలుగుబంటో అడ్డం వస్తే?"

"ఏం పర్వాలేదు నీకేం అవదు దాని వన్ను. ఏదన్నా మృగం మీదికొస్తే నిన్ను అడుకొని అవకాశం కలుగుతుంది దక్కుతా భయపడకు"

"నాకేం భయంలేదు అంత ధైర్యవంతురివి ఇలాంటుదిని గోడపెట్టినట్లు నువ్వుండగా నాకు భయం ఏమిటి?"

దారిలో చలిమంటలు వేసుకొని అడుగులకి వోమారు మద్దుపెట్టుకుంటూ

"నూరేళ్ళాయు భయ్యాను"

"నువ్వే ప్రతి పాదం అడుగులకి..."

మంచులో [illegible] దిగబడిపోతూంటే తడుముకుంటూ పాదం దగబడిపోతూంటే అక్కడొక పెద్ద లోహపు చట్టం పంచుతో కప్పబడిపోయి కనిపిస్తూంది. దానినుంచి కన్యాను కప్పిన చిన్న విమానాలువేలాడుతున్నాయి కోరికి వెలవల ఓ చిన్న పాక వుంది వేనవిలో రెండు చిన్న గుర్రాలు దానిలో కట్టేస్తారు ఇప్పుడవి లేవు చిన్న పిల్లల ఆటలు కేకలు కూడా లేవు నేమా. పెలిక్స్తూప్పు అక్కడ మరివిధా లేరు

మేమెప్పుడూ ఇంట విడవడంలేదు

అరుకి నది నిమిషాలు ఇంకో నది నిమిషాలలో అతడు ఫోన్ చేసాడు మా ఇద్దరిమధ్యా మరో మనిషి అడ్డువున్న సంగతి ఆయనకు తెలియదు ఈ రెండు రోజులనుంచి అతడూ మా మధ్య అడ్డు వస్తూనేవున్నా అలవాటు హఠాత్తుగా వత్యక్షం అవుతాడని నేనే అనుమానించలేదు. ఈ క్షణంవరకూ అతడుఅవరిచితుడే.

సాయంకాల సమాచారం ఇంకా చివర పేజీ చూడవలేదు

వత్రికి ఏపాటు. ఆఖరు పుటలో అడుగున ఎడమచేతవేపు మూలలో పెద్ద అక్షరాలలో కనిపించింది.

"వన నగరంలో..."

మొదటపంక్తి చదివేసరికి ఒళ్ళంతా మనిషిపోయింది "సాయంకాలం బాగాపొద్దు పోయేక ఇద్దరు పడుచువాళ్ళు నెరిసిన నిదిలెంబడే వెడుతున్నారు" నేను పెలిక్స్తూనే ఆ వెడుతున్నది..."రుంచు దిబ్బలు నది నీటిలో కొట్టుకుపోతున్నాయి. హఠాత్తుగా వారికి ఒక దిబ్బమీద ఒకమనిషి కనబడ్డాడు అతడు నిల్చున్న మంచువంక దొర్లిపోకుండా బహుకష్టంమీద పూకం నిలపుకుంటున్నాడు అంతకన్నా పెద్ద దిబ్బ మీదికి చేరాలని గంతాడు. కాని కాలుజారి నీటిలో పడిపోయాడు ప్రాణ ప్రమాదం ఏర్పడింది ..."

— పెలిక్స్తు నేమా నీటి అంచుకంటా పరుగెత్తాం. ఒగురుస్తూ నీటి అంచున నిలబడిపోయాం. నీరింకా తడుకట్టిపోలేదు ఆనాడు మంచు బాలా దట్టంగా కురిసింది ఆ మంచుకి గట్టు తెల్లగానూ. కానిమధ్య నది నల్లగా, చల్లగా, మహాభయం కలిగిస్తూ వుంది.

"వళ్ళు కొరుకుతున్నట్లుందికదూ."

"ఎవరు?"

"నది దాని వాలకం నాకునచ్చలేదు"

"నిజమే వేనివికాలం అయితే బాగుంటుందికాని..."

అతడు నన్ను రెక్కపట్టుకొని ఆపి, తన వేపు తిప్పుకున్నాడు.

"మనం పాతిక అడుగులు వేసి వుదాం?"—అన్నాడు

"కాలేం వేసే వుంటాం పెలిక్స్!"

గట్టు ఎక్కేసి, అడపాతడపా కార్లు తిరుగుతూన్న ఖాళీగావున్న రోడ్డుకి చేరుకొనివుంటే మా జీవితం మామూలు దారిని నిరాటంకంగా సాగిపోయేది—మా జీవితం ఆనందంగా నడిచిపోయేది కాని, ముందు ముందు ఏం జరుగుతుందో ఎవరు చెప్పగలరు నల్లగా, వళ్ళు కొరుకుతున్న నదిని విడిచిపోవాలనిపించలేదు గట్టు మీదికున్న మెట్టు గమనించలేదు

రోడ్డుపైకి గనక వెళ్ళిపోయివుంటేనా? ఇంకా సమయం మించిపోలేదు మరో నూరు అడుగులు సాగితే మరింక ఆశ వుండదు

"వేనవిలో మంచి హుషారుగా. మిన మినలాడుతూ అల్లరి పిల్లలా వుంటుంది. కాని యిప్పుడు ఆఖరికి నకనకలాడుతూ మాటవేసి కూర్చున్న క్రూరమృగంలా వుంది" అన్నాడు

"అబ్బ ఆ మాట అనకు..."

"నాకిలా వుంటేనే బాగుంటుంది..."

"మగాడివికాదూ..."

"ఔను మగాడినే..." అంటూ అతడు నా రెండు భుజాలూ పట్టుకొని దగ్గరకు తీసుకొన్నాడు.

"ఇప్పుడు చలేస్తూందా?"

"లేదు."

తనలో తనే మాట్లాడుకుంటున్నట్లు నెమ్మదిగా, వినబడీ వినబడకుండా అన్నాడు

"ఒక్క నిముషం మా యింటికి పోదామా?"

"వెడదామంటావా?"

"ఊ... ఈ వేళ రాత్రి ఒక్క నిమిషం మా యింటి రా..."

"అలాగే పెలిక్స్."

నెమ్మదిగా గుర్రగారలాడుతున్న నల్లని నదివంక తిరిగి చూసేను. నాకళ్ళని నేనే నమ్మలేకపోయేను నది ప్రవాహంలో జాలువారుతున్న మంచు దిబ్బల మీద మనిషి. ఆనందపం చూపు భ్రమకాదు గదా. ఆయన సాయంకోసం అరుస్తున్నట్లున్నాడే!

కాదు. భ్రమకాదు. ఆ కొన్ని ఇంతపుకి ఆహారం దొరికింది!

"పెలిక్స్! చూడు, ఎవరో మనిషి!"

ఒక్క మాట చెయి కోటు బొత్తాలమీద పెట్టుకొనివుంటే, భయోత్పాదకంగా వున్న ఆ కేళ్ళకెగసి ఒక్క అడుగు వేసివుంటే!

బహుశా నేను అతనిని వాడించే వుండే దానిని వెనక్కి పిలిచివుండే దానిని

బహుశా అలా చేసివుండే దానివేమో దెవ్వలేను..

నది మృత్యుతాండవం చేస్తూంది నా పాణాలనా మిన్నయ్యే వానిని దానికి బలిపెట్టలేను దానికి ఇదరు బలికావాలా? ఆ నది నీటిలో దిగడ. పట్టి తీసివేయాలని పని కాని ఆ ఏవాహంలోని మంచు దిబ్బమీద ఆ మనిషి! కాళ్ళు పెట్టగలిగితే పోతున్నా వలాగో దానినే అంటిపెట్టుకుని వున్నాడు ఎవరన్నా ఆయనకు సాయం చేయాలి!

"ఇంకా ఇక్కడే వున్నావా? అన్నదున్నరంటే ఏమవుతుంది?"

ఒకతర్కంలో కిలిక్కు గట్టు ఎక్కేసి రోడ్డుమీదికెళేడు దానే పోతున్న కారు ఆపేడు

"మనిషి మునిగిపోతున్నాడు"

"ఎక్కడ?"

"అదిగో ప్రవాహం మధ్య మంచు దిబ్బమీద."

జాడిదరంగు ఉటత చర్మం కోటు తొడుక్కున్న ఒక లావుపాటి ఆమె వెలికేకలేసింది

"అయితే నువ్వేం చేస్తున్నావు? ఇంకొకరినెవ్వరినో బావడానికి వెళమంటావా?"

ఇంకో కారు వచ్చింది మూడో కారు నిలబడింది

ఈమధ్యలో మంచుదిబ్బమీద ఆమనిషి నిశ్చలంగా మహాధైర్యంగా ప్రాణం

(మిగతా 6వ పేజీలో)

లిఖుయేనియాకథ

నల్ల నది

వృత్తి కళాకారుల సంక్షేమానికి సంస్థ

(8వ పేజీ తరువాయి)

సమాచార సేకరణకు పూనుకుంటుంది, రాష్ట్రంలోని వివిధ కళాకారుల గల "పరిచయ" గ్రంథం ఒకటి ప్రచురించడానికి సంకల్పిస్తోంది

ఈ రంగస్థల కళాకారులు మోపనంలో హాయిగా బ్రతుకు గల్గిన వృద్ధాప్యంలో వారి సంరక్షణకు సంక్షేమ పథకాలు కొన్ని లేవు రంగస్థల కళాకారులందరూ తమ జీవితంలో సంవత్సరానికి ఒకరోజు శ్రమదానం చెయ్యాలనే నిర్ణయించబడింది. ది ఈ పథకం ద్వారా ప్రోగయిన ధనంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని "గీతా" ముఖ్యోద్దేశం కూడా

ఈ రంగస్థల కళాకారుల సంస్థలు, నాటకాలు గ్రామాలలోనే కాక పట్టణాలలో కూడా పరిర్యించి, ప్రభుత్వ ప్రజల మన్ననలు పొందేలా ప్రయత్నం జరగాలి

ఇటీవలనే ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాటక రంగంపై చిన్నచూపు పన్ను రద్దు చేయించడం ముదావహం ఈ చర్య నాటక రంగానికి కొత్త జీవితం పోసినంతటి అతిశయోక్తి కాదు

ఈ రంగస్థల కళాకారులకు స్థిర నివాసాలు కూడా కావాలి నురలి కింపెసిల పరిస్థితి దూస్తే శోచనీయం. ఏ గ్రామంలోనో వారు నాటక రంగస్థలంలోనే కాపురాలు జీవిస్తున్నారు ప్రభుత్వం వీరికి ప్రత్యేక స్థలాలు కేటాయించి, రంగస్థల కళాకారుల కాలనీలు ఏర్పాటుకై దోహదం చేయాలి

ఏ కాలంలోనైనా, ఎవరైనా తనకు యిష్టమైన రంగంలో వృత్తి ఏర్పరచుకొని జీవించగలిగినవాడు వృత్తికి శోభ. వ్యక్తికి హోదా పెరుగుతుంది తద్వారా కళారంగంలో స్వయం పోషకత్వం కళాకారుడు సాధించుకుని పురోభివృద్ధి చెందడం తథ్యం

ఎన్నికలు న్యాయసమ్మతంగా, స్వేచ్ఛగా జరిగేందుకు

సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయ సమ్మతంగా ఉండేందుకు అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయి. ఓటర్లను భయ పెట్టడం, మారు పేర్లతో ఓటు చేయడం—వీటి విషయంలో కఠినంగా వ్యవహరిస్తారు.

మీ ఓటు హక్కును నిర్భయంగా, అరమరికలు లేకుండా ఉపయోగించండి. మీ ఓటు రహస్యంగా ఉంటుంది.

వీరులై దౌర్జన్యాన్ని ఎదిరించడానికి ప్రయత్నించండి.

మీ ఓటు వేసేందుకు లంచమూ, ఏ ఇతర ఆకర్షణకూ లోబడవద్దు.

మీ పోలింగ్ కేంద్రం మీ నివాసానికి సమీపంలోనే ఉంది. అభ్యర్థీ, అతని తాలూకు మనుష్యులూ సమకూర్చే వాహనాలు ఉపయోగించవద్దు.

సహకార పౌరులుగా ఓటు చేయటం మీ పవిత్ర కర్తవ్యమనీ గుర్తుంచుకోండి

ఎస్. పి. సేన్-వర్మ
భారతదేశ ఎన్నికల ముఖ్య అధికారి

davp 70/617



కనరా స్ప్రింగులు దృఢంగా వుంటాయి

-ఎందుకంటే మాకు అవసరమైన ఉక్కు మిశ్రమాన్ని మేమే తయారు చేసుకుంటున్నాము

కనరా స్ప్రింగులు పటిష్టంగా, శక్తివంతంగా వుంటాయి. దిగుమతి చేసిన ఉక్కుతో చేయబడిన స్ప్రింగులకంటేను యివి ఎక్కువ వీళ్లు మన్నుతాయి. అమెరికను లేక ఐరోపియను రాజవీధులలాగ సమంగా వుండని అంటే ఎగుడు దిగుడుగా, ఎత్తు పల్లాలుగా వున్న రోడ్లు, ప్రదేశాలలో వెళ్లున్నప్పుడు శిక్షను అనుభవించడానికే అవి తయారు చేయబడ్డాయి.

కనరా వర్క్‌షాపులలో మాకు అవసరమైన మేలైన ప్రత్యేకమైన ఉక్కు మిశ్రమాన్ని మేమే తయారుచేసుకుంటాము. అందుకే ఈ స్ప్రింగులు శ్రేష్ఠంగా, ఎటువంటి కుదింపులనైనా తట్టుకోగలిగి వుంటాయి. స్ప్రింగులు తయారుచేసే పరిశ్రమను 1942లో మేమే ప్రప్రథమంగా స్థాపించాము. అప్పట్నుంచీ ఈ పరిశ్రమలో మాదే అగ్రస్థానం.

ది కనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
కొడియాల్‌బైల్, మంగళూరు-3.